# గాంధీ మెట్రో స్టేషన్ వద్ద గుర్తుతెలియని డెడ్ బాడీ

**సికింద్రాబాద్, డిసెంబర్ 06 (సిద్దిపేట పవర్):**
గాంధీ ఆస్పత్రి మెట్రో స్టేషన్ వద్ద గుర్తుతెలియని డెడ్ బాడీ వెలుగు చూసింది. చిలకలగూడ పోలీసులు తెలిపిన వివరాలు.. గాంధీ మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబర్ 1027 సమీపంలోని మెట్రో మెట్ల వద్ద పడి ఉన్న దాదాపు 3540 ఏళ్ల వ్యక్తి డెడ్ బాడీని సిబ్బంది గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వెళ్లి చూడగా ఎలాంటి వివరాలు లభించలేదు. డెడ్ బాడీని గాంధీ మార్చురీకి తరలించి భద్రపరిచారు. ఫోటోలోని వ్యక్తిని గుర్తుపట్టిన వారు చిలకలగూడ పీఎస్ లో పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు



# డా. బి.ఆర్. అంబేద్కర్‌కు స్కై ఫౌండేషన్ ఘన నివాళి

**సికింద్రాబాద్, డిసెంబర్ 06 (సిద్దిపేట పవర్):**
దేశ రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని స్కై ఫౌండేషన్ తరఫున సికింద్రాబాద్ మెట్టు గూడ లోని ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ చూపిన మార్గం, చేసిన సంస్కరణలు నేటికీ దేశానికి దిక్సూచి అని కార్యక్రమంలో ప్రసంగించారు. రాజ్యాంగం, చట్టాలను ప్రతీ భారతీయుడు గౌరవించి అమలు చేస్తే ఆకలి, నిరాశ్రయుల సమస్యలు తగ్గుముఖం పడతాయని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై.సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని తదితరులు పాల్గొన్నారు.



# యశోదలో అంతర్జాతీయ యు.బి.ఇ. స్పైన్ కాన్ఫరెన్స్ విజయవంతం

**సికింద్రాబాద్, డిసెంబర్ 06 ( సిద్దిపేట పవర్ ):**
హైటెక్ సిటీలో యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో యూనిలేటరల్ బైపోర్టల్ ఎండోస్కోపీ (UBE) స్పైన్ సర్జరీలపై రెండు రోజుల అంతర్జాతీయ కాన్ఫరెన్స్ & లైవ్ వర్క్‌షాప్ జరిగింది. 500 మందికి పైగా స్పైన్ సర్జన్లు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రధాన అతిథి పద్మశ్రీ పుల్లెల గోపీచంద్ ప్రారంభించారు. స్పోర్ట్స్ ఇంజురీస్, వెన్నెముక? సమస్యలు క్రీడాకారుల్లో పెరుగుతున్నాయని గోపీచంద్ పేర్కొన్నారు. మినిమల్లీ ఇన్వాసివ్ స్పైన్ సర్జరీల పురోగతిని, గ్లోబల్ జ్ఞాన మార్పిడికి ఈ కాన్ఫరెన్స్ దోహదం చేస్తున్నదని యశోద ఎండీ డాక్టర్ జి.యస్.రావు తెలిపారు. ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ రోగులకు తక్కువ కోత, తక్కువ హాస్పిటల్ స్టే, వేగవంతమైన కోలికను అందిస్తోందని సీనియర్ సర్జన్ డాక్టర్ బాలరాజశేఖర్ చంద్ర అన్నారు. లైవ్ సర్జరీలు, హ్యాండ్స్‌ఆన్ ట్రైనింగ్, కేస్ డిస్కషన్‌లు కార్యక్రమంలో నిర్వహించారు.



# డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

- **బిజెపి నేత పురురవ రెడ్డి**

**సికింద్రాబాద్, డిసెంబర్ 06 ( సిద్దిపేట పవర్ ):**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని రెండు ప్రదేశాల్లో ఉన్న ఆయన విగ్రహాలకు బీజేపీ రాష్ట్ర యువనేత మర్రి పురురవ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సంస్కర్తగా, దళితుల హక్కుల కోసం పోరాడిన మహానేతగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని పురురవ రెడ్డి తెలిపారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు అందించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీజేపీ స్థానిక నాయకులు అంగ ముత్తు శ్రీనివాస్, గుంటి సత్యానారాయణ, ఎ.కుమార్, రఘునాథ్ గౌడ్, మాంచాల గోపి తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ ఆసుపత్రిలో అంబేద్కర్ వర్ధంతి

**సికింద్రాబాద్, డిసెంబర్ 06 ( సిద్దిపేట పవర్ ):**
సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ ఆసుపత్రి ఓపి బ్లాక్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి సూపరింటెండెంట్ డా.వాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఆర్ ఎం ఓ డా.శేషాద్రి, డా.కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.




# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 69వ వర్ధంతి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ డిసెంబర్ 6 ప్రతినిధి**
మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకల్లో దుబ్బాక పట్టణం ధర్మాజీపేటలో పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, ఎస్.ఎస్.ఎల్ ఉపాధ్యక్షులు గట్టు శ్రీకాంత్, నైన్త్ వార్డ్ మాజీ కౌన్సిలర్ బత్తుల స్వామి, 8 వార్డ్ ఇంచార్జ్ కౌన్సిలర్ అభ్యర్థి ఏరువ కుమార్, బత్తుల రాజు, నైన్త్ వార్డ్ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ బురాని మధు, ధ్యాగల కుమార్, వనం ఉదయ్ కుమార్, బత్తుల స్వామి చిన్న, గట్టు శివయ్య, తలారి రవి, శివరాజ్యం గౌడ్, రమేష్ గౌడ్, గట్టు భాస్కర్, బొల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పూర్తి సందర్భంగా

# సికింద్రాబాద్‌లో రేపు భారీ సంబరాలు

**సికింద్రాబాద్, డిసెంబర్ 06 ( సిద్దిపేట పవర్ )::**
కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకొని మూడవ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున 8 వేడుకలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ నాయకుడు అదం సంతోష్ కుమార్ తెలిపారు. డిసెంబర్ 7న సాయంత్రం 4 గంటలకు సీతాఫలమండి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసభ, అభివృద్ధి సమీక్ష, ప్రజలతో సంభాషణ, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయని చెప్పారు. ఇప్పటివరకు ప్రభుత్వ హామీ పథకాలు, గృహలక్ష్మి, చెక్కుల పంపిణీ, రైతు బంధు, విద్యార్థి పథకాలు, ఆరోగ్య పింఛన్లు, ఉద్యోగాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మూడో ఏడాదిలో అభివృద్ధి ప్రాజెక్టులు, GHMC పథకాలు, ప్రజాసమస్యల పరిష్కారం, 2047 విజన్ అమలుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు, యువజన మహిళా సంఘాలు, రైల్వే కార్మికులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.



## ఏకగ్రీవంగా ఎన్నికైన సల్కం రేణుక మల్లేశం

# యాదవ్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .

- **గ్రామాన్ని సమస్యలు లేకుండా తీరుస్తా. సల్కం రేణుక మల్లేశం యాదవ్**

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 6 ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పోతారం గ్రామానికి చెందిన సల్కం రేణుక మల్లేశం యాదవ్ శనివారం నాడు ఎమ్మెల్యే స్వగ్రామమైన పోతారంలోసర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... దుబ్బాక నియోజకవర్గంలో నా సొంత ఊరు పోతారంలో సర్పంచ్ స్థానాన్ని అని పార్టీ లు కలిపి ఏకగ్రీవం చేయడం సంతోషం గా ఉంది అన్నారు... సల్కం రేణుక మల్లేశం యాదవ్ ని పార్టీలకు అతీతంగా ఊరు అభివృద్ధి కోసం ఏకగ్రీవం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు. ఊరును అభివృద్ధి చెయ్యాల్సిన బాధ్యత సల్కం రేణుక మల్లేశం యాదవ్ మీద ఉన్నది.. అందుకు నా వంతుగా సహాయం నేను కూడా అందిస్తా... ఈ గ్రామ ప్రజలు కూడా ఇప్పటి లెక్కనే వారికి సహాయసహకారాలు అందించి మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నా..





# తాళ్లపల్లి సర్పంచ్ గా నీల ప్రభాకర్ ఏకగ్రీవ ఎన్నిక.

- **గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సేవ చేస్తా**

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 6 ప్రతినిధి**
తాళ్లపల్లి సర్పంచ్ గా నీల ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1వ వార్డు గొడుగుపల్లి నాగరాజు,, 2వ వార్డు గడ్డం యాదగిరి, 3వ బోడోల అంజయ్య, 4వ వార్డు బొమ్మరపు సుకన్య, 5వ వార్డు గోదా శృతి, 6వ మంగమొళ్ల మారుతి, 7వ వార్డు పాతూరు నవీన్ గౌడ్, 8వ వార్డు వెలుపల సత్తవ్వ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# దౌలతాబాద్ మండలం లో 5 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు

**సిద్దిపేట పవర్ దౌల్తాబాద్ డిసెంబర్ 6**
దొమ్మాట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,సూరంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, దౌలతాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఇందుప్రియాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుమలాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల మరియు రాయపోల్ మండలంలోని 3 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనాజిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, . మంతూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్ లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమాలవళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్ ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటివసతి ఇలా ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు కావున వెబ్ కాస్టింగ్ కు పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని తెలిపారు. అలాగే పోలింగ్ స్టేషన్ లో కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాటు చెయ్యాలని ఆయా ఏంపిడిఓ లను ఆదేశించారు. ఆయా అంగన్వాడి సెంటర్, పాఠశాలలోని విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. పిల్లలతో తెలుగు పద్యాలు పలికించారు. బాగా చదువుకోవాలని టిచర్ చెప్పినట్లు వినాలని పిల్లకు సూచించారు.








# గంభీర్ పూర్ లోప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి

**సిద్దిపేట పవర్ దుబ్బాక డిసెంబర్ 6**

దుబ్బాక మండలం గంభీర్ పూర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన దుబ్బాక దుబ్బాక మండల పరిధిలో గంభీర్ పూర్ గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామంలో వారితో పాటు దళిత బహుజనలు,బిఆర్ఎస్




పార్టీ కుటుంబీకులు,నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# అధికంగా మద్యం సేవించడంతో వ్యక్తి మృతి....

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ డిసెంబర్ 6 ప్రతినిధి**

అధికంగా మద్యం తాగడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన దుబ్బాకలో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాలు... దుబ్బాక పట్టణానికి చెందిన చెక్కపల్లి సుధాకర్(45) వ్యవసాయం, కూలి పనులు చేసేవాడు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శుక్రవారం ఉదయం వ్యవసాయ పొలంలో గడ్డి మందు కొట్టేందుకు కుమారునితో కలిసి వెళ్లి, ఇంటికి తిరిగి వచ్చాడు. అనంతరం బయటకు వెళ్తున్నానంటూ వెళ్లి పట్టణంలోని ఒక బార్ అండ్ రెస్టారెంట్లో అధికంగా మద్యం తాగి, అక్కడే కిందపడ్డాడు. దీంతో కొంతమంది స్థానికులు అతన్ని ఆటోలో ఇంటికి తీసుకువచ్చి పడుకోబెట్టారు. కొంత సమయం తర్వాత భార్య అతన్ని లేపిన లేవకపోవడంతో, కంగారుపడి దుబ్బాక 100 పడకల ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి సుధాకర్ మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతుని భార్య రాజమణి ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.



# ఘనంగా డాక్టర్ బి అంబేద్కర్ 69వర్ధంతి

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి డిసెంబర్ 6**

మిరుదొడ్డి: మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అస్క స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ద్వారా దేశంలో కులాల కుళ్ళును కడిగేసి కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించారని హా మహనీయుని అడుగుజాడలో ఆలోచన విధానాలతో ముందుకెళ్లారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు నక్క సాయి, మద్దెల ప్రవీణ్, మద్దెల నరేష్, కిచ్చన్నగారి మహేష్, పొడెటి మహేందర్, పొడెటి నర్సింలు, నక్క రాజం, ర్యాకం నర్సింలు, కుమార్, స్వామి, భాను, కిరణ్, మద్దెల యాదగిరి, ర్యాకం బాలమల్లు, బుచ్చిరెడ్డి, కాస కిష్టయ్య, మద్దెల రోశయ్య, కాన్గంటి శ్రీనివాస్, మొగుళ్ళ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు..





# డా.బీఆర్ అంబేడ్కర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు..

- **సీసీ నగర్ లో బీజేపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి**

**సికింద్రాబాద్, డిసెంబర్ 06 ( సిద్దిపేట పవర్ ):**

రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని శనివారం బన్సీలాల్ పేట డివిజన్ చాచా నెహ్రూనగర్ లో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేడ్కర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో



సికింద్రాబాద్ పార్లమెంటరీ బీజేపీ కన్వీనర్ టి.రాజశేఖర్ రెడ్డి, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మహేశ్ రామంచ, సీనియర్ నాయకులు కేఎం కృష్ణ, ఎలకొండ శ్రీనివాస్ ముదిరాజ్, కే.కృష్ణ, వై.సురేశ్,శీలం శివలింగం,కే.గణేశ్, బి.పరమేశ్,డి.అరుణ్,జంపాల సాయి, కృష్ణ కుమార్ యాదవ్, సాయిరాం, శ్రావన్, డి.లక్ష్మన్ పాల్గొన్నారు.

# నంగునూరు మండలంలో రెండు చోట్ల సర్పంచులు ఏకగ్రీవం

**నంగునూరు, డిసెంబర్ 6 (సిద్దిపేట పవర్)**

నంగునూర్ మండలంలో 25 గ్రామాలకు గాను రెండు గ్రామ పంచాయతీ సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వివరాలకు వెళ్తే నంగునూరు మండలంలో ఖాతా గ్రామానికి చెందిన గుడ్డి సోని భర్త మహేష్ ను ఖాత గ్రామ ప్రజలు ఏకగ్రీవం చేశారు. ఈ గ్రామంలో 8 వార్డులు ఉండగా ఏడవ వార్డు తప్ప మిగతా వార్డు మెంబర్లు అందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ సోని మహేష్ లు గ్రామ సేవలో నిరంతరం గ్రామ ప్రజల సమస్యల తీర్చడానికి సదా గ్రామ ప్రజల సేవలో ఉంటామన్నారు. గ్రామ ప్రజలకు వాళ్లపైన నమ్మకం ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.



కొత్తగా ఏర్పడ్డ సంతోష్ నగర్ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచిగా సంతోష్ నగర్ గ్రామ పంచాయతీ ప్రజలు బానోత్ సరోజన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సరోజన మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి మొదటిసారి



గ్రామపంచాయతీకి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకున్న నా ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటానన్నారు. అభివృద్ధి బాటలో నడుచుకుంటానన్నారు.

# గ్రామాల్లో కోతుల బెడద నివారించే అభ్యర్థులనే గెలిపించండి..

- **తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం పిలుపు**

**సికింద్రాబాద్, డిసెంబర్ 06 ( సిద్దిపేట పవర్ ):**

తెలంగాణ గ్రామాలను వేధిస్తున్న కోతుల సమస్యను పరిష్కరించగల అభ్యర్థులనే రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించాలని తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (జై కిసాన్) విజ్ఞప్తి చేసింది. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన ప్రెస్ మీట్ లో ఫోరం ప్రతినిధులు మాట్లాడారు. కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఈ సమస్యను ఉద్యమ రూపంలో ముందుకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. కోతుల బాధల నుంచి గ్రామాలను విముక్తి చేయాలని ప్రతిజ్ఞ చేసే అభ్యర్థులనే ప్రజలు ఎన్నుకోవాలని కోరారు. అలాగే ఎన్నికై వచ్చే సర్పంచులు కోతుల బెడద నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపించి, స్థానిక




ఎమ్మెల్యేలపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వం స్పందించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కలెక్టర్ ఎంవీ రెడ్డి, ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు డాక్టర్ పద్మనాభ రెడ్డి, టీడీఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి, తెలంగాణ సోషల్ మీడియా ప్రెసిడెంట్ కరుణాకర్, కోతుల బాధితుల సంఘం అధ్యక్షుడు రవి నేత, రిటైర్డ్ ప్రొఫెసర్ వాసుదేవ్, అనిల్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 14 వార్డును అభివృద్ధి కోసం పాటుపడతా

- **పిట్ల ప్రశాంత్ 14 వ వార్డు అభ్యర్థి.**

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి డిసెంబర్ 6**

సిద్దిపేట జిల్లా సాధారణ రెండవ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా మిరుదొడ్డికి చెందిన యువకుడు సామాజిక కుటుంబానికి చెందిన ఒక బీసీ బలహీనవర్గాల అభ్యర్థి 14వ వార్డు అభివృద్ధి కోసం 14 వార్డులో ఉన్న సమస్యల పైన తాను ప్రజలతో మమేకమై 14వ వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఒక యువకుడ్ని వార్డు అభ్యర్థిగా గెలిపించాలని స్టూలు గుర్తుకు ఓటు వేసి వార్డు అభివృద్ధి కోసం అందుబాటులో ఉండి అందరికీ సేవ



చేసే అవకాశం ఇవ్వాలని 14 అవార్డు అభ్యర్థులను కోరుతున్నాను.

# పెద్దచీకోడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దోసల రవి

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 6 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకోడు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దోసల రవి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని గ్రామపెద్దలను చేతులెత్తి నమస్కరిస్తున్నాను. ప్రజలకు, పెద్దలకు, విద్యావంతులకు, మేధావులకు, యువజన సంఘాల నాయకులు గ్రామ ఓటర్లకు ఒక్కసారి నన్ను గెలిపించి గ్రామపంచాయతీకి సర్పంచ్ గా గెలిపించి మమ్మల్ని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు



# అంబేద్కర్ ఆశ సాగాలను నెరవేరుస్తాం..

- **సిద్దిపేట రెండో వార్డులో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు**

**సిద్దిపేట డిసెంబర్ 06**

నవభారత నిర్మాత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసిన అర్పించామని సిద్దిపేట రెండో వార్డు నరసాపురం అంబేద్కర్ యూత్ అధ్యక్షులు శివకుమార్ అన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలని కొనసాగించేలా ఆయన బాటలో నడుస్తామని తెలిపారు..అంబేద్కర్ ఆశయ బాటలో నడుస్తామన్నారు.. ఆయన వర్ధంతి వేడుకలు ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించమన్నారు.. ఈ కార్యక్రమంలో నాయిని సాయి మల్లు, మోత్కూర్ కనకయ్య, మోత్కూర్ కనకరాజు, నాని నరేష్, చిట్యాల కరుణాకర్, నాయిని సాగర్, సందీప్, శ్రీనివాస్ రెడ్డి, బండారి పరశురాములు, విద్యాసాగర్, సురేష్,వార్డ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..




# గంభీర్ పూర్ 4 వార్డును అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేస్తా

- **జంపాల మౌనిక4 వ వార్డు అభ్యర్థిగా**

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 6 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ 4వ వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా గంభీర్ పూర్ చెందిన జంపాల మౌనిక సామాజిక కుటుంబానికి చెందిన ఒక బీసీ మహిళ అభ్యర్థిగా 4వ వార్డు అభివృద్ధి కోసం 4 వార్డులో ఉన్న సమస్యల పైన తాను ప్రజలతో మమేకమై 4వ వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఒక మహిళవార్డు అభ్యర్థిగా గెలిపించాలని గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి వార్డు అభివృద్ధి కోసం అందుబాటులో ఉండి అందరికీ సేవ చేసే అవకాశం ఇవ్వాలని 4 అవార్డు అభ్యర్థుగా కోరుతున్నాను.



# నా మీద అభిమానం చూపిస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా

- **ఇటిక్యాల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బత్తిని పార్వతమ్మ**
- **కత్తెర గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బత్తిని పార్వతమ్మ ఇంటింటి ప్రచారం భాగంగా చెరుకు లక్ష్మారెడ్డి మాజీ ఎంపీటీసీ అయ్యుబ్ ఆధ్వర్యంలో కత్తెర గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలియించాలని తెలిపారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బత్తిని పార్వతమ్మ మాట్లాడుతూ నా మీద అభిమానంతో చూపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. గ్రామంలోనీ గత పాలకుల హయాంలో భూ సమస్యలు పరిష్కారం కాలేదని తాను గెలిచిన తర్వాత భూ సమస్యలు పరిష్కారం చేస్తానని తెలిపారు. మన ఊరు గ్రామ అభివృద్ధి పర్చే విధంగా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా కత్తెర గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీ తోగెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం కార్యకర్తలు సత్తయ్య ప్రవీణ్ సందీప్ ఉపేంద్ర కనకయ్య నాగమణి మమతా సంతోష్ లలిత కనకవ్వ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఉరివేసుకొని గృహిణి ఆత్మహత్య

తన ఇంట్లోనే ఉరివేసుకొని గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం... రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన పెద్దోళ్ల సుష్మ(32)కు దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో వ్యవసాయం పెద్దోళ్ల శ్రీకాంత్ తో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొంతకాలంగా భర్త, అత్త, మామల నుంచి పలు రకాలుగా వేధింపులు ఎక్కువయ్యాయి అంటూ సుష్మ వారి తల్లిదండ్రుల వద్ద తరచు వాపోయేది. దీనితో తల్లిదండ్రులు ఆమెకు తరచుగా నచ్చచెప్పేవారు. ఈ క్రమంలో శనివారం సుష్మ తిమ్మాపూర్ లోని భర్త ఇంట్లోనే ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తించిన ఆమె కుటుంబ సభ్యులు సుష్మ పుట్టింటి వారికి సమాచారం అందించారు.

# సరైన నాయకుడిని ఎన్నుకోవడమే ఆ మహనీయుడికి నిజమైన నివాళి

- ఆకునూరు లో అంబేద్కర్ కి వర్ధంతి సందర్భంగా నివాళులు




**చేర్యాల, డిసెంబర్ 6 (సిద్దిపేట పవర్)**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో ఆయన విగ్రహానికి నాయకులు నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన కల్పించిన ఓటు హక్కు ద్వారా మంచి నాయకుడును ఎన్నుకోవడం ద్వారానే ఆయనకు మనం నిజమైన నివాళి అర్పించిన వారు అవుతామని తెలిపారు..ఆయనను ఆదర్శంగా తీసుకొని అందరూ ఉన్నత స్థాయిలో జీవించాలి అని దిశా నిర్దేశం చేశారు.. కార్యక్రమంలో కోతి దాసు, జంగిటి బిక్షపతి, ముచ్చల వంశీ, మీనుగు హరీష్, బిక్షపతి, సురేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఇటిక్యాల గ్రామ అభివృద్దే నా లక్ష్యం

- బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి నార్సొల్ల దిన రాజలింగం
- ఉంగరం గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించండి



**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి నార్సొల్ల దిన రాజలింగం ఇంటింటికి ప్రచారంలో భాగంగా రవికాంటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటిక్యాల గ్రామ అభివృద్దే నా లక్ష్యం అని అన్నారు. గ్రామ ప్రజలు సమస్యల పరిష్కారం చేసే వ్యక్తి నీ తమ అమూల్యమైన ఓటువేసి భారీ మెజార్టీ తో గెలిపించిన ఆశీర్వదిం చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సిగిరిపల్లి రమేష్ ఏరోళ్ల నరేష్ తుమ్మ బాబు హాబిద్ బేగం రాచకొండ ఆంజనేయులు బత్తిని ప్రవీణ్ ధ్యాప లక్ష్మి మెట్టు స్వామి తుమ్మ అఖిల నార్సొల్ల మౌనిక బీ ఆర్ యస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు విలువను తెలియజేసేలా ప్రచార గీతం

- అందరికీ అర్థం అయ్యేలా చిత్రీకరించిన వినయ్

**చేర్యాల, డిసెంబర్ 6 (సిద్దిపేట పవర్)**




రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పౌరుడికి ఓటు హక్కు విలువ తెలియజేసేలా ఒక గీతాన్ని విడుదల చేశారు ధూళిమిట్ట మండలం లింగాపురం గ్రామానికి చెందిన వినయ్..ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఓటు ను డబ్బుతో కొనుగోలు చేస్తున్న నాయకులను, దానిని అలాగే స్వీకరిస్తున్న ప్రజలకు దాని విలువ తెలియజేయడానికి మేము చేసిన ప్రయత్నమే ఈ గీతం అని తెలిపారు..ఈ గేయాన్ని మేము https://youtu.be/ MP1jqrqHe1I?si=66u991xHjZ7THHYQ ఈ యూట్యూబ్ ఛానల్ లింక్ పొందుపరచామని, ప్రతీ ఒక్కరూ చూసి మమ్మల్ని ఆదరించగలరని వినయ్ విజ్ఞప్తి చేశారు.

# నామినేషన్ ప్రక్రియ ముగిసింది అభ్యర్థుల గుర్తులు వచ్చాయి ఇక మొదలైంది పంచాయతీ సంగ్రామం.

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి డిసెంబర్ 6**

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డిలో స్థానిక సంస్థల ఎన్నికల గుర్తులు రావడంతో అభ్యర్థులు గుండెల్లో రైలు పరుగులు పెడుతున్నాయి. గుర్తులు రావడంతో అభ్యర్థులు ఎప్పుడు పిలవని అభ్యర్థిని కూడా పిలుస్తూ పలకరిస్తూ మాట్లాడుతూ ఒకసారి చూడు అన్న అంటూ మాట్లాడుతూ తిరుగుతున్నారు. ఏది ఏమైనా స్థానిక సంస్థల ఎన్నికల వల్ల కొన్ని కలవని బంధాలు కలుస్తున్నాయి స్థానిక సంస్థల పోటీ చేస్తున్న అభ్యర్థుల గుర్తులు రావడంతో మండల కేంద్రంలో హడావుడి చోటుచేసుకుంది మొత్తానికి గెలుపు నీదా నాదా అన్నట్టు ఎవరు కూడా తగ్గేది లేనట్టుగా కనిపిస్తున్నట్లు ప్రజలు గుసగుసలు పెడుతున్నారు.




# మిరుదొడ్డికి ఎంపీ రఘునందన్ రావు రాక

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి డిసెంబర్ 6**

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు మిదిదొడ్డి గ్రామానికి స్థానిక సంస్థలు ఎన్నికల్లో భాగంగా బిజెపి అభ్యర్థి అయిన కానుగంటి స్వప్న శ్రీనివాస్ మద్దతుగా ప్రచారానికి వస్తున్నట్లు బిజెపి సీనియర్ నాయకులు టెలికాం సభ్యుడు మొగుళ్ళ మల్లేశం సీనియర్ నాయకులు కమ్మరి స్వామి బిజెపి కార్యకర్తలు శ్రీనివాస్ తెలిపారు



# డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నీవలర్పిన నాయకులు

- యువత మహనీయుని అడుగు జాడల్లో నడవాలి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**



జగదేవపూర్ మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో డాక్టర్. బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నీవలర్పించిన నాయకులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేటి యువత మహనీయునీ అడుగు జాడల్లో నడవాలని ఓటు హక్కుకు రూప కర్త డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మహనీయులు కల్పించిన ఓటుతో మంచి నాయకుని ఎన్నుకునే అవకాశం కలిపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ బుద్ధ నాగరాజు ఇక్బాల్ కొంపల్లి శ్రీనివాస్ కొంపల్లి మహేష్ శ్ ఎం ఆర్ పీయస్ నాయకులు మచ్చ గణేష్ దినేష్ మచ్చ బాబు భాస్కర్ సాయి శ్రీకాంత్ నాగరాజు శ్రీకాంత్ కొంపల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి ఎలా చేయాలనే కంటెంట్ ఉన్నా వ్యక్తి కుకునూరి కృష్ణ

- గ్రామ ప్రజల అండదండలతో భారీ మెజార్టీతో గెలుపు ఖాయం
- దౌలాపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుకునూరి కృష్ణ



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుకునూరి కృష్ణ ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి నాయకత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుకునూరి కృష్ణ అభివృద్ధి ఎలా చేయాలో అన్నా మంచి భావజాలలు ఉన్నా వ్యక్తి పేద ప్రజల వెనక భాధలు తెలిసిన వ్యక్తి మరింత ఉత్తజంతో ముందుకు సాగుతున్నరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు కృష్ణని గెలిపిస్తాయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు ఉచిత కరెంట్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలతో భారీ మెజార్టీ తో గెలిపిస్తాయిని అన్నారు. గ్రామంలో కొంతమంది వ్యక్తలు మధ్యంతో ఓటు కొల్లాగొట్టాలని చుసిన నిజాయితే నన్ను గెలిపిస్తుందని ప్రజలు ఆశీర్వదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జూపల్లి మహేష్ మద్దికుంట ఉప్పల్ రెడ్డి దెశెట్టి భాస్కర్ మర్రికింది మహేష్ గౌడ్ మంజే నవనీత లింగం అనేమైన శ్రీనివాస్ రేణుక గొడుగు పుష్పలత కొలిప్యాక నవనీత పరమేశ్వర్ ఈరమైన నరేష్ కుకునూరి నారాయణ మంజుల వార్డు సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో జోరుగా దూసుకుపోతున్న చిక్కుడు సుధాకర్

- లింగారెడ్డి పల్లి అభివృద్ధి చెసి చూపిస్తా ఆదరించండి
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చిక్కుడు సుధాకర్




**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చిక్కుడు సుధాకర్ ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తి నీ నన్ను ఒక్కసారి ఆశీర్వదించడీ. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజల సమస్యలు తెలిపిన వ్యక్తి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామానికి ఎలాంటి సమస్యలు ఉన్నా అన్నా అంటే రెప్ప పాటు ఆలస్యం చేయకుండా మీ ముందు వాలిపోతా ఆధారిస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. గ్రామంలో మంచి నీటి సమస్య లు ఉన్నా పరిష్కారం చేసే వ్యక్తి గా మీ ముందుకు వస్తున్న అన్నారు. ప్రజల ఆశీస్సులు తమని భారీ మెజార్టతో గెలిపించాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- ఇంటింటి ప్రచారం లో దూసుకుపోతున్న కొంపెల్లి కరుణాకర్
- జగదేవపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొంపెల్లి కరుణాకర్
- జగదేవపూర్ అభివృద్దే నా జీవిత లక్ష్యం



**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి:**

జగదేవపూర్ మండల కేంద్రంలో జగదేవపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొంపెల్లి కరుణాకర్ ఇంటింటి ప్రచారం లో భాగంగా గ్రామ ప్రజలు ఆశీర్వదించాలని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. జగదేవపూర్ అభివృద్ధి నా జీవిత లక్ష్యం అన్నారు. గ్రామ అభివృద్ధి మరింత చేస్తానని ప్రజల సమస్యల పరిష్కారం తీరుస్తానని తెలిపారు.గ్రామాని ఉత్తమ గ్రామ పంచాయతీ గా తీర్చిద్ధిదుతానని పేర్కొన్నారు. భారీ మెజార్టీతో ఆశీర్వదిం చాలని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ కార్యకర్తలు బింగి నర్సిములు శేఖర్ కాంగ్రెస్ వార్డు సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో జోరుగా దూసుకుపోతున్న బీ ఆర్ యస్ అభ్యర్థి మంజే లింగం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామ బీ ఆర్ యస్ అభ్యర్థి మంజే లింగం ఇంటింటి ప్రచారం లో భాగంగా చిలుకూరి మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కొన్నే జయమ్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం లో దూసుకుపోతున్నారని గ్రామ అభివృదద్దే జీవిత లక్ష్యం గా పరిపాలన చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి త్రాగునీరు సమస్య పరిష్కారం గ్రామానికి ఇంటింటికి శుభ్రమైన త్రాగునీరు అందించే మరమ్మతులు, ఎక్కడైనా బోరు అవసరం అయితే ఏర్పాటు చేయడం గ్రామంలో మినరల్ వాటర్ సదుపాయాలు కలిపించటం, సిమెంట్ రహదారులు డ్రైనేజి అభివృద్ధి పాత డ్రైనేజి మార్చి కొత్త డ్రైనేజి లైన్లు మంజూరు ఏర్పాటు చేయటం ప్రతి వారం శానిటేషన్ డ్రావ్, గ్రామంలో యల్ ఎడ్ లైట్స్ ఏర్పాటు చేయటం గ్రామ అర్యోగమే మా లక్ష్యం మహిళకు స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక మద్దత్తు యువతకు కంప్యూటర్ మొబైల్ రిపేర్ వంటి స్కిల్ డవలప్మెంట్ శిక్షణ వంటివి గ్రామ అభివృద్ధి లో భాగంగా చేయటం జరుగుతుందనీ అన్నారు. గ్రామ ప్రజలు తనను భారీ మెజార్టీ తో అమూల్యమైన ఓటు ఫుట్ బాల్ కి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీ ఆర్ యస్ కార్యకర్తలు ఈ కార్యక్రమం లో బోయిని పుల్లయ్య మంజే ముత్యాలు మంజే నర్సమ్మ రాజు జూపల్లి బంగారి మంత్రి సత్యనారాయణ సత్తయ్య అనేమైన బాలరాజు పోచమ్మ రాంచంద్రం మహిళలు కార్యకర్తలు కర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నీవలర్పిన నాయకులు

- యువత మహనీయుని అడుగు జాడల్లో నడవాలి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో డాక్టర్. బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నీవలర్పించిన నాయకులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేటి యువత మహనీయునీ అడుగు జాడల్లో నడవాలని ఓటు హక్కుకు రూప కర్త డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మహనీయులు కల్పించిన ఓటుతో మంచి నాయకుని ఎన్నుకునే అవకాశం కలి పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ బుద్ధ నాగరాజు ఇక్బాల్ కొంపల్లి శ్రీనివాస్ కొంపల్లి మహేష్ శ్ ఎం ఆర్ పీయస్ నాయకులు మచ్చ గణేష్ దినేష్ మచ్చ బాబు భాస్కర్ సాయి శ్రీకాంత్ నాగరాజు శ్రీకాంత్ కొంపల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

